కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న కేంద్రం : సిఐటియు

కరపత్రాలను పంపిణీ చేస్తున్న సిఐటియు నాయకులు

హిందూపురం : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ము కాస్తోందని సిఐటియు పట్టణ నాయకులు రాము విమర్శించారు. ఏప్రిల్ 5న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని, కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, కనీస పింఛను రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అత్తార్ బాబా, అంజి, గంగప్ప, రమేష్, జబీవుల్లా, బాలు, తిమమయ్య పాల్గొన్నారు.

భగ్గుమన్న పుట్టపర్తి

- టిడిపి, వైసిపి శ్రేణుల యుద్ధకాండ
- సవాళ్లు, ప్రతి సవాళ్లతో ఉద్రిక్త పరిస్థితులు
- సత్యమ్మ ఆలయం వద్ద చెప్పలు, టెంకాయలు విసురుకున్న కార్యకర్తలు

వైసిపి దాడిలో ధ్వంసం అయిన పల్లె కారు అద్దాలు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ప్రశాంతంగా ఉన్న పుట్టపర్తి ఒక్కసారిగా భగ్గుమంది. టిడిపి, వైసిపి శ్రేణుల బహిరంగ ఘర్షణతో ఆ ప్రాంతం యుద్ధ వాతావరణాన్ని తలపించింది. సత్యమ్మ దేవాలయం సాక్షిగా ఒకరిపై ఒకరు చెప్పులు, రాళ్లతో దాడులు చేసుకున్నారు. సవాళ్లు ప్రతి సవాళ్లతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... వారం రోజుల క్రితం లోకేష్ యువగళం పాదయాత్ర శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలో కొనసాగింది. ఈ పాదయాత్రలో పుట్టపర్తి వైసిపి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అవినీతిపై లోకేష్ పలు విమర్శలు చేశారు. దీనిపై ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. గడిచిన నాలుగేళ్లలో పుట్టపర్తిలో తాను చేసిన అభివద్ధి గురించి మీడియాకు వివరించారు. వీటిన్నింటిపై బహిరంగ చర్చకు పట్టణంలోని సత్యమ్మ గుడి దగ్గరకు రావాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికి సవాల్ విసిరారు. అభివృద్ధిపై ఇద్దరం సత్యమ్మ ఆలయం వద్ద ప్రమాణం చేద్దామని పేర్కొన్నారు. అభివృద్ధిపై చర్చకు తాను టీడీపీ కార్యాలయం వద్దకైనా, లోకేష్ పాదయాత్ర వద్దకైనా వస్తానని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని, పుట్టపర్తి అభివృద్ధిపై చర్చకు సిద్ధం అంటూ మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పల్లె రఘునాథరెడ్డి ప్రతిసవాల్ విసిరారు. శనివారం నాడు పట్టణంలోని సత్యమ్మ గుడి వద్దకు రావాలని ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ సవాళ్లు, ప్రతి సవాళ్లు గత వారం రోజులుగా టిడిపి, వైసిపి నాయకుల మధ్య కొనసాగుతున్నాయి. రెండు పార్టీల నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసుకోవడంతో పరిస్థితి చేయిదాటిపోయింది. దీంతో పోలీసులు శుక్రవారం రాత్రి నుంచి పట్టపర్తిలో 30యాక్టును అమల్లోకి తెస్తున్నట్లు ప్రకటించారు. సత్యమ్మ గుడి వద్దకు ఏ పార్టీ నాయకుడూ రావొద్దని ఆదేశాలు జారీ చేశారు.

శనివారం ఉదయం నుంచే ఉద్రిక్త పరిస్థితులు

సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో పుట్టపర్తిలో శనివారం ఉదయం నుంచి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఉదయం పుట్టపర్తి టిడిపి కార్యాలయం వద్ద పల్లె రఘునాథరెడ్డితో పాటు, ఇతర టిడిపి ముఖ్య నాయకులను పోలీసులు గహనిర్బంధం చేశారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అనుచరులు వాహనాల్లో టిడిపి కార్యాలయం ముందు నుంచి కేకలు వేసుకుంటూ సత్యమ్మ గుడి వద్దకు వెళ్లారు. దీంతో టీడీపీ కార్యాలయంలో నిర్బంధంలో ఉన్న పల్లె రఘునాథరెడ్డి కార్యాలయం వెనుక వైపు పైకప్పు నుంచి కింద ఉన్న షెడ్డుపైకి దూకి కారులో సత్యమ్మ గుడి వద్దకు చేరుకున్నారు. అప్పటికే అక్కడున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు చెప్పులు, రాళ్ల, టెంకాయలతో విసిరారు. టిడిపి వైపు నుంచి కూడా ఇదే రకంగా చెప్పులు వైసిపి శ్రేణులపై విసిరారు. ఈ దాడుల్లో పల్లె రఘునాథరెడ్డి వాహనంతో పాటు, మరో రెండు వాహనాల అద్దాలు పగిలిపోయాయి.

సత్యమ్మ ఆలయం వద్ద పడి ఉన్న చెప్పలు, టెంకాయలు...

కారుపైకి ఎక్కి సవాల్ విసురుతున్న పల్లె రఘునాథరెడ్డి

పోలీసుల లాఠీఛార్జీ

సత్యమ్మ ఆలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పెద్ద సంఖ్యలో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. డీఎస్పీ యశ్వంత్, సిఐలు బాలసుబ్రమణ్యం రెడ్డి, నిరంజన్ రెడ్డి, జయ నాయక్‌లు ప్రత్యేక బలగాలతో సత్యమ్మ గుడి వద్దకు చేరుకున్నారు. 30వ యాక్టు అమల్లో ఉన్నందున ఎవరూ బయట ఉండకూడదంటూ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, పల్లె రఘునాథరెడ్డిలకు తెలియజేశారు. అయినా రెండు పార్టీల నాయకులు అక్కడి నుంచి వెళ్లకపోవడంతో పోలీసులు ఇరువర్గాలపై లాఠీఛార్జీ చేశారు. సత్యమ్మ గుడివద్ద ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలను అక్కడి ఉంచి బలవంతంగా ఖాళీ చేయించారు. అంతకుముందే పల్లె రఘునాథరెడ్డితో పాటు టిడిపి నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని వదిలేశారు. పోలీసులు వైసిపి నాయకులకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తూ టిడిపి నాయకులు పోలీస్ స్టేషన్, సత్యమ్మ గుడి వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. వైసిపి, టిడిపి శ్రేణుల ఘర్షణతో ప్రస్తుతం పుట్టపర్తి నివురుగప్పిన నిప్పులా ఉంది.

పుట్టపర్తి పవిత్రతకు భంగం కల్పిస్తున్న వైసిపి : నిమ్మల

ప్రశాంతత, శాంతికి నిలయం అయిన పుట్టపర్తి పవిత్రతకు భంగం కలిగేలా వైసిపి నాయకులు ప్రవర్తించారని మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప పేర్కొన్నారు. పుట్టపర్తిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అభివద్ధి గురించి చర్చలకు పిలిచి ఇలా దాడులు చేయడం దుర్మార్గం అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పుట్టపర్తిలో దాడుల విష సంస్కతి పెరిగిందన్నారు. అక్రమాలు, బెదిరింపులు అధికం అయ్యాయని చెప్పారు. వైసిపి నేతలు దాడులు, దౌర్జన్యాలను మాని అభివృద్ధిపై చర్చకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సామకోట ఆదినారాయణ, గూడూరు ఓబులేసు, విజయ్ కుమార్ రామాంజనేయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేది ధనార్జన పాలన : పల్లె

ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పుట్టపర్తి సంక్షేమాన్ని గాలికొదిలి అక్రమ మార్గంలో ధనార్జనే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి విమర్శించారు. శనివారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎప్పుడూ లేని విధంగా పుట్టపర్తిలో యుద్ధ వాతావరణం చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. సత్యసాయి భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా వైసిపి నాయకులు ప్రవర్తించారని విచారం వ్యక్తం చేశారు. పుట్టపర్తి ప్రాంతంలోని బిల్డర్‌లతో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి డబ్బులు గుంజాడని తెలిపారు. ఉద్యోగులపైనా దందా చేశాడని ఆరోపించారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు రహదారులకు నిధులు మంజూరు చేశామని, అవే రహదారులను ఇప్పుడు ప్రారంభిస్తూ తానే నిధులు మంజూరు చేయించానని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని 193 చెరువులకు తమ హయాంలోనే డిపిఆర్ తయారు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో జాతీయ రహదారులు వేస్తుంటే అవి కూడా తానే వేయిస్తున్నానని శ్రీధర్‌రెడ్డి డబ్బా కొట్టు కొంటున్నాడన్నారు. సత్యసాయి జిల్లా ఏర్పాటులో అందరి కృషి ఉందన్నారు. ఇప్పటికైనా శ్రీధర్‌రెడ్డి అవాస్తవాలు మాని వాస్తవాలు ప్రజలకు చెప్పాలని హితవు పలికారు. ఇక శనివారం నాడు పుట్టపర్తిలో జరిగిన సంఘటనకు పోలీసుల వైఫల్యమే కారణమన్నారు. పోలీస్ 30 యాక్ట్ ప్రకారం ఇరువర్గాలను నిర్బంధించి ఉంటే ఈ సంఘటన జరిగేదే కాదన్నారు. వైసిపికి ఒకలా, టిడిపికి ఒకలా పోలీసులు వ్యవహరించారని ఆరోపించారు.

అభివృద్ధి కనిపించలేదా.? : ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తి నియోజకవర్గంలో గత నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి పల్లె రఘునాథ్ రెడ్డికి కనిపించలేదా అని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం నాడు తాను టిడిపి కార్యాలయం ముందు నుంచే వెళ్లానని తెలిపారు. ఈసమయంలో టిడిపి వారే రెచ్చగొట్టేలా కేకలు వేశారన్నారు. సత్యమ్మ గుడి వద్దకు వచ్చిన పల్లె తొడగొట్టి, మీసాలు దువ్వితే వైసిపి కార్యకర్తలు ఆవేశపడ్డారన్నారు. నారా లోకేష్ ఓడీసీ బహిరంగ సభలో కనీసం 12 కేసులు ఉన్న వారికే టికెట్ ఇస్తామని చెప్పాడని అందుకే పల్లె కేసుల కోసం రెచ్చిపోతున్నాడని తెలిపారు. నియోజకవర్గంలో 25 వేల ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. 193 చెరువులకు నీళ్లు తెచ్చామన్నారు. 17వేల కోట్లతో జాతీయ రహదారులు మంజూరు అయ్యాయన్నారు. ఇప్పటికైనా పల్లె వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. ఈ సమస్యను ఇంతటితో ముగిద్దామని లేని పక్షంలో తాము కూడా సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, వ్యవసాయ సలహా మండలి ఆవుటాల రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతితో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్యమ్మ గుడి వద్ద ఉన్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

రాష్ట్రంలో భారాల పాలన

- యువగళంలో నారా లోకేష్
- 57వ రోజు ధర్మవరంలో కొనసాగిన పాదయాత్ర

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

రాష్ట్రంలో ప్రజలపై అనేక భారాలను మోపుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని టిడిపి జాతీయ కార్యదర్శి నారాలోకేష్ పేర్కొన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర 57వ రోజు శనివారం నాడు ధర్మవరం సమీపంలోని ప్యాదిండి ఆంజనేయస్వామి ఆలయం నుంచి ప్రారంభమైంది. మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాలశ్రీరామ్, పరిటాల సిద్దార్థతో కలిసి లోకేష్ పాదయాత్ర చేశారు. చెన్నేకొత్తపల్లి మండలం చందమూరు విడిది కేంద్రం నుంచి ధర్మవరం పట్టణ సమీపంలోని మార్కెట్ యార్డ్ వరకు 15 కిలోమీటర్ల మేర శనివారం పాదయాత్ర సాగింది. ప్యాదిండి ఆంజనేయస్వామి గుడి వద్ద నుంచి ప్రారంభమైన పాదయాత్ర ధర్మవరం పట్టణంలోని కేతిరెడ్డికాలనీ, ఇందిరమ్మ, వైఎస్ఆర్ కాలనీ, లక్ష్మీచెన్నకేశవపురం, సాయినగర్, ఆర్టీసీబస్టాండ్, కాలేజ్, కళాజ్యోతి, ఎన్టీఆర్ సర్కిళ్ల మీదుగా అంజుమన్, తేరు కూడిలి, కదిరి గేటు నుంచి మార్కెట్‌యార్డు వరకు కొనసాగింది. ప్యాదిండి ఆంజనేయస్వామి ఆలయం వద్దకు రాగానే పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు భారీ స్వాగతం పలికారు. గజమాలలు వేసి ఆహ్వానించారు. ఆయా ప్రాంతాల్లో అడుగడుగునా నారా లోకేష్‌కు టిడిపి అభిమానులు ఘనస్వాగతం పలికారు. పాదయాత్ర సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు రావడం లేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ప్రజలపై పన్నుల భారాలు వేసి నడ్డివిరుస్తున్నారన్నారు. వైసిపి పాలనలో మైనార్టీలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదన్నారు. జగన్ ఒక కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్ అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిత్యావసర సరుకుల ధరలు, పన్నుల భారాన్ని తగ్గిస్తామన్నారు. యువతకు స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, సవితమ్మ, కర్నూల్ జిల్లా పత్తికొండ టీడీపీ ఇన్‌ఛార్జి కేఈ శ్యాంబాబు, మదమంచి స్వరూప, అంబికా లక్ష్మీనారాయణ, గోనుగుంట్ల విజయకుమార్, ఎల్.నారాయణచౌదరి, ఎల్.నరేంద్రచౌదరి, రంగయ్య, రామ్మూర్తి నాయుడు, చింతలపల్లిమహేశ్ చౌదరి, కమతంకాటమయ్య, ఫణికుమార్, భీమనేని ప్రసాదనాయుడు పాల్గొన్నారు.

వినతులు... విజ్ఞాపనలు..

లోకేష్ పాదయాత్రలో పలువురు సమస్యలపై ఆయనకు వినతిపత్రాలు అందజేశారు. ప్రభుత్వ గహాల నిర్మాణం కోసం తమ భూములను సేకరించి పేదలకు ఇళ్లపట్టాలు పంపిణీచేశారని, అయితే భూయజమానులకు గత ప్రభుత్వంలో ఇంటిపట్టాలు మంజూరు చేయగా ఈప్రభుత్వం వచ్చిన తరువాత రద్దుచేసిం దని మండల పరిదిలోని పోతులనాగేపల్లికి చెందిన పలువురు రైతులు నారా లోకేష్‌కు విన్నవించారు. గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు మంజూరు చేసిన అర్హులైన పేదలకు తిరిగి పట్టాలు ఇప్పించాలని కోరారు. ఆయన స్పందిస్తూ టీడీపీ ప్రభుత్వం రాగానే అర్హులందరికి ఇంటిపట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా శ్రీకష్ణదేవరాయ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా ప్రభుత్వం నిర్వహించే విధంగా చట్టం తీసుకురావాలని కాపు కార్పోరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు, ధర్మవరంలో బలిజ భవనానికి స్థలం కేటాయించాలనే తదితర సమస్యలపై బలిజ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలని టిడిపి వడ్డెర సంఘం నాయకులు పల్లపు రవీంద్ర ఆధ్వర్యంలో లోకేష్‌ను కోరారు. స్వర్ణకారులకు బీమా సౌకర్యం కల్పించాలని స్వర్ణకారులు వినతిపత్రం అందించారు.

నారా లోకేష్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న ధర్మవరం టిడిపి శ్రేణులు

పసుపునీళ్లతో స్వాగతం

యువగళం పాదయాత్ర పట్టణంలోకి ప్రవేశించగానే 25వ వార్డు టీడీపీ ఇన్‌ఛార్జి భీమనేని ప్రసాదానాయుడు ప్రత్యేక అభిమానంతో స్వాగతం పలికారు. ట్యాంకర్‌ను ఏర్పాటుచేసి పసుపునీళ్లతో లోకేష్‌కు స్వాగతం పలికారు. ప్యాదిండి ఆంజనేయస్వామి గుడి నుంచి పట్టణంలోని షిర్డీసాయి బాబా గుడి వరకు 6 కిలోమీటర్ల మేర పసుపునీళ్లతో నేలను తడుపుతూ స్వాగతం పలికారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

కలెక్టర్ బసంత్‌కుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని కలెక్టర్ పి.బసంత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రవాణా, పోలీసు, నేషనల్ హైవేస్, ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్, ఇంజినీరింగ్, మున్సిపల్, ఆర్టీసీ శాఖల అధికారులతో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. తొలుత జిల్లా రవాణా శాఖ అధికారి ఎన్ఎన్.కరుణసాగర్‌రెడ్డి మూడేళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై కూలంకుశంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పలు రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిల్లాస్థాయి కమిటీ పటిష్టంగా, ప్రణాళిక బద్ధంగా చర్యలు రూపొందించాలని ఆదేశించారు. అలాగే ప్రమాదాలకు ముఖ్య కారణంగా ఉన్న అంశాలపై దృష్టి సారించాలన్నారు. నేషనల్ హైవేస్ ఆధ్వర్యంలో అవసరమైన మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన పనులు చేపట్టాలన్నారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న హోటళ్లు, దాబాల వద్ద, వ్యవసాయ పొలాల గట్లు, ఇరుకు రోడ్లు, నాణ్యత లేని రోడ్లు తదితర ప్రాంతాలతోపాటు ముఖ్య జంక్షన్లలో సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనల అవగాహన చర్యలు, రోడ్డుపై రాత్రి సమయాల్లో ఇసుక రవాణాల్లో ఎద్దుల బండ్లపై తీసుకెళ్లే సమయంలో రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. జాతీయ రహదారులు, అప్రోచ్ రోడ్లల్లో సోలార్ బ్లింకర్స్, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని, ప్రధాన కూడల్లో విద్యుత్ దీపాల ఏర్పాటు, ఓవర్ లోడుతో వెళ్తున్న ఆటోలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎన్.హెచ్ 42, 44 రోడ్లపై జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న బ్లాక్‌స్పాట్‌ల వద్ద ప్రమాదాలు జరగకుండా నివారించేలా చూడాలన్నారు. ప్రమాదాల జరగకుండా మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్లు కనిపించేలా చేయడం లాంటి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిటిఓ కరుణాసాగర్ రెడ్డి, ఏఎస్పి రామకష్ణ ప్రసాద్, ఎంవిఐలు సివి రమణ, వరప్రసాద్ శివశంకర్, పంచాయతీరాజ్ ఎస్ఈ గోపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్సి సంజీవయ్య, నేషనల్ హైవే సైట్ ఇంజనీర్ భరత్, ఆర్ఎం ఆర్టిసి మధుసూదన్, డిఐఓ ఎన్ ఐ సి రవిశంకర్, నాయక్ తదితరులు పాల్గొన్నరు.

కోడిపందేల స్థావరాలపై మెరుపు దాడులు

ప్రజాశక్తి-తలుపుల

నిర్మానుష ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు కోడిపందేలు ఆడుతున్న స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. వివరాలకు వెళ్తే.. తలుపుల మండల పరిధిలోని కేతిరెడ్డివారిపల్లి తండాలో ఎవరూ లేని ప్రదేశంలో భారీ ఎత్తున కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు పక్కాగా అందిన సమాచారం మేరకు మక్బూల్‌బాషా తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. అయితే కోడిపందేలు ఆడుతున్న వారు పారిపోయారు. పందేలు ఆడుతున్న ప్రదేశంలో 20 ద్విచక్ర వాహనాలు, ఆటో వదిలి వెళ్లిపోయారు. రెండు కోళ్ల స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పాచిపట్టిన రోడ్డుపైనే కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

బురదలో వారపుసంత

రొద్దంలో పైప్‌లైన్ లీకేజీ ఇబ్బందులు పడ్డ ప్రజలు

ప్రజాశక్తి-రొద్దం

మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన వారపు సంత బురదలో సాగింది. మండల కేంద్రంలో ప్రతి శనివారం వారపు సంత నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో రెండు సంవత్సరాల క్రితం పెనుగొండ ప్రధాన రహదారిలోని చావిడి వద్ద పైప్‌లైన్ లీకేజీ అవుతోంది. దీంతో మోటార్ ఆన్ చేసినప్పుడల్లా నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. ఆ నీరంతా రోడ్డుపై వెళ్లకుండా దుకాణాల వైపు కాలువ ఏర్పాటు చేసి ఒకవైపు వెళ్లే విధంగా ఏర్పాటు చేశారు. ఆ కాలువ కొద్దికొద్దిగా తెగిపోవడంతో నీరు పారి రోడ్డుపై పాచిపట్టి ప్రమాదకరంగా మారింది. దీంతో సంతకు వచ్చిన వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొంతమంది భయపడతూ సంత చేయాల్సి వచ్చింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పైప్‌లైన్ లీకేజీని అరికట్టి వారపు సంతను శుభ్రం చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

పుట్టపర్తిలో ఏరువాక కేంద్రం

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి జిల్లాకేంద్రంలో శనివారం రెడ్డిపల్లి ఏరువాక కేంద్రాన్ని ఏర్పాటు చేసినటు ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ రామసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సాగుపై సలహాలు, సూచనలు అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ కోర్సు చేస్తున్న విద్యార్థులకు పంటలను ఆశించే కీటక, తెగుళ్ల నివారణపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున రైతులు ఏరువాక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

అవినీతికి పాల్పడిన ఆర్‌పిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-హిందూపురం

అవినీతికి పాల్పడిన పురపాలక సంఘం పరిధిలోని మెప్మా విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఆర్‌పి రాణిని వెంటనే విధుల నుంచి తొలగించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు మహిళలు డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో మెప్మా విభాగం ముందు ఆయా మహిళా సంఘాల ప్రతినిధులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ఐశ్వర్య లక్ష్మి సమైక్య పరిధిలో 20 మహిళా సంఘాలు ఉండగా రాణి ఆర్‌పిగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈమె బోగస్ చెక్కులు ఉపయోగించుకుని ఒకసారి రూ.1.50 లక్షలు, రెండోసారి రూ.లక్ష, మూడోసారి రూ.50 వేలు బ్యాంకు నుంచి నగదు డ్రా చేశారన్నారు. దీంతో పాటు ఈమె వేతనం బ్యాంకు ద్వారా తీసుకోవడంతోపాటు సమైక్యలో నిలువ ఉన్న నగదును తీసుకుందన్నారు. ఈ వ్యవహారాలన్నీ బయటకు రావడంతో సమైక్యను 16 సంఘాలు కలిసి ఈమెను వెంటనే తొలగించాలని తీర్మానం చేసి మెప్మా అధికారులకు ఇచ్చినప్పటికీ ఇంతవరకు తొలగించలేదన్నారు. దీంతోపాటు ఆమెకు అనుకూలంగా ఉన్నవారికి సమైక్యలో అందించే రుణాలపై రూపాయి వడ్డీ, అనుకూలంగా లేని వారికి రూ.2 వడ్డీని వసూలు చేస్తోందని ఆరోపించారు. వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

మెప్మా కార్యాలయం ముందు మహిళల ఆందోళన

మెప్మా కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న మహిళలు

లేపాక్షిలో మాట్లాడుతున్న ఎంఇఒ నాజరాజునాయక్

'పది' పరీక్షలకు సర్వం సిద్ధం

లేపాక్షి : మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాల్లో 829 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఎంఇఒ నాగరాజునాయక్ తెలిపారు. ఈమేరకు శనివారం స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో పరీక్ష కేంద్రాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా పరీక్ష కేంద్రాల్లో మంచినీరు, బెంచీలు, కరెంటు, తదితర సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు పరీక్షల చీఫ్‌లు నాగరాజు, సుబ్బారెడ్డి తెలిపారు. ఈమేరకు మండలంలోని ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను శనివారం తనిఖీ చేసి ఏర్పాట్లపై స్థానిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రెండు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాల కేంద్రంలో 227, కెజిబివిలో 170 మంది విద్యార్థులు పరీక్షలు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి 12:45 వరకూ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, తాగనీరు, వైద్యం వంటి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.

రేపటి నుంచి ఒంటిపూట బడులు

గాండ్లపెంట : ఈనెల 3వ తేదీ సోమవారం నుంచి మండలవ్యాప్తంగా ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు ఎంఇఒ కృష్ణానాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎండలు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కావున ఉదయం 7:45 నుంచి 12:30 గంటల వరకు పాఠశాలలు ఉంటాయన్నారు.

అరుణాచలంకు ప్రత్యేక బస్సులు

కదిరి టౌన్ : పౌర్ణమి రోజు అరుణాలం గిరిప్రదక్షిణ చేసేందుకు వీలుగా కదిరి నుంచి ఈనెల 5వ తేదీ రాత్రి 9.00 గంటలకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసినట్ల్ ఆర్టీసీ డిపో మేనేజర్ బి.మైనోద్దీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దలకు రూ.860 బస్సు చార్జీలు వసూలు చేయనున్నట్లు తెలిపారు. కావున భక్తులు ఈ అవకావాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందస్తుగా టిక్కెట్ కోసం స్థానిక బస్టాండ్‌లోని రిజర్వేషన్ కౌంటర్‌లో పొందవచ్చన్నారు. ఫోన్‌పే ద్వారా టికెట్ పొందాలనుకుంటే సెల్..93981 11522ను సంప్రదించాలని కోరారు.

మడకశిర : అరుణాలానికి మడకశిర డిపో నుంచి ఈనెల 5వ తేదీన బుధవారం స్థానిక ఆర్టీసీ డిపో నుంచి బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు డిపో మేనేజర్ రామసుబ్బయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు సాయంత్రం నాలుగు గంటలకు సూపర్ లగ్జరీ బస్ సర్వీస్ బయలుదేరనున్నట్లు తెలిపారు. పోను, రాను రూ.1,410 బస్సు ఛార్జీలను నిర్ణయించినట్లు తెలిపారు. కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పౌష్టికాహారం చిరుధాన్యాలతో ఆరోగ్యం పదిలం

అగళి : రోజూ చిరుధాన్యాలు తీసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లీలావతి, ఎంపిపి రేణుక కామరాజు తెలిపారు. శనివారం మండలంలోని ముక్కుడాంపల్లి అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్వాడ పక్షోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా అన్నిరకాల ధాన్యాలు ముందుంచి ప్రదర్శన రూపంలో వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు చిరుధాన్యాలు, కూరగాయలు అందించడం వల్ల తల్లులు, పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. చిన్న పిల్లల ఎదుగుదలతోపాటు అన్ని రకాల పోషకాలు చిరుధాన్యాల్లో మాత్రమే లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు, కార్యకర్తలు, ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లీలావతి, ఎంపిపి రేణుక

వేడెక్కుతున్న రాజకీయాలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వేసవికాలం కావడంతో ఎండల వేడి పెరుగుతోంది. ఇదే సమయంలో రాజకీయ వాతావరణమూ వేడెక్కుతోంది. ముందస్తు ఎన్నికలు కూడా రావచ్చునని ఊహాగానాలు మొదలైన నేపథ్యంలో రాజకీయ నాయకులు చురుకయ్యారు. తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ పాదయాత్ర కూడా జిల్లాలో కొనసాగుతోంది. ఈ పర్యటన సమయంలో ఆయన ప్రస్తావిస్తున్న స్థానిక సమస్యలతో అధికార పార్టీ నాయకులు వీటిపై ఘాటుగా స్పందిస్తున్నారు. దీంతో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం తారా స్థాయికి చేరుతోంది. సవాళ్లు, ప్రతిసవాళ్లు పెరిగిపోతున్నాయి. దీంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కుతోంది. యువగళం పాదయాత్ర అనంతరం పుట్టపర్తిలో అధికార ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు రెండు రోజులుగా విసురుకున్న సవాళ్లు మంగళవారానికి తారా స్థాయికి చేరాయి. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే పుట్టపర్తిలో ఈసారి మాత్రం ఉద్రిక్తతలకు దారితీసే విధంగా సాగింది. బహిరంగ చర్చకు రెండు వైపుల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు మోహరించడం, పరస్పరం చెప్పులు విసురుకోవడం, టెంకాయలు విసురుకున్నారు. దీంతో పుట్టపర్తిలో హైటెన్షన్ వాతావరణమే నెలకొంది. ఇక రాప్తాడులోనూ అదే పరిస్థితి నెలకొంది. జాకీ పరిశ్రమ పోవడానికి అధికారపార్టీ నాయకులే కారణమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ రాప్తాడు నియోజకవర్గంలో జరిగిన పాదయాత్ర సందర్భంగా ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో వైసిపి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి వారిపై తీవ్ర స్థాయిలోనే విమర్శలు చేశారు. ఇద్దరి మధ్య ఇప్పటికీ మాటల యుద్ధమే సాగుతోంది. మంగళవారం నుంచి లోకేశ్ పాదయాత్ర ధర్మవరంలో ప్రవేశించింది. ఇక్కడా కూడా అధికార, ప్రతిపక్ష పార్టీ మధ్య మాటల యుద్ధం పెరిగే అవకాశముంది. ఎన్నికల ముందు రెండు పార్టీల మధ్య మాటల యుద్ధంతోపాటు నేరుగా ఘర్షణలకు సైతం దిగే పరిస్థితులు నెలకొంటున్నాయి. వీటిని అదుపు చేయడం పోలీసులకు సైతం తలకు మించి భారమే అవుతోంది. జరుగుతున్న పరిణామాలు ఎన్నికల వాతావరణాన్ని తలపిస్తున్నాయి. త్వరలోనే ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయని జరుగుతున్న ప్రచారంతో రాజకీయ నాయకులు సైతం యాక్టివ్ అవుతున్నారు. ఏప్రిల్ మూడవ తేదీన మంత్రివర్గ సమావేశం అనంతరం ఒక స్పష్టత వస్తుందని రాజకీయవర్గాల్లో చర్చ సాగుతోంది. దీంతో ఎన్నికల బరిలో దిగే నేతలంతా ప్రజల్లోకి వెళ్లేందుకు అవసరమైన సన్నాహకాలకు సిద్ధమవుతున్నారు. టిక్కెట్లు ఎవరికి వస్తాయి, ఎవరికి రావన్న అంశాలు కూడా రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. ప్రజలకు చేరవయ్యేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించుకుంటున్నారు. అదే సమయంలో అధిష్టానం కంట్లో పడేందుకు మార్గాలను అన్వేషించుకుంటున్నారు. ఆయా రాజకీయ పార్టీలు కూడా అభ్యర్థుల పరిస్థితులపై సర్వేలను సైతం చేస్తున్నారు. గెలుపు గుర్రాల కోసం అన్వేషణ చేపడుతున్నాయి. బలాబలాలను బేరీజు వేసుకునే పనిలో పడ్డాయి. దీంతో మొత్తంగానే రాజకీయ హడావుడి అప్పుడే మొదలైంది. జిల్లాలో ఇప్పటి వరకు కప్పదాట్లు మొదలవలేదు. ఇకపై మొదలయ్యే అవకాశాలూ లేకపోలేదన్న చర్చ రాజకీయవర్గాల్లో సాగుతోంది. ఎన్నికల బరిలో దిగే ఆలోచనున్న వారు ఇక నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధపడుతున్నారు.

సంక్షేమం పేరుతో అభివృద్ధి శూన్యం : టిడిపి

ప్రజాశక్తి-హిందూపురం

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమం పేరుతో రాష్ట్రంలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని టిడిపి నాయకులు విమర్శించారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వివిధ పద్దుల కింద కేటాయించిన బడ్జెట్‌ను కేటాయింపులకు వాడకుండా ఇతర కేటాయింపులకు మళ్లించారన్నారు. ముఖ్యంగా రోడ్డు, భవనాలు, నీటి పారుదల శాఖలకు తూతూమంత్రంగా నిధులు కేటాయించి, వాటిని సైతం ఇతర ప్రయోజానాలకు వాడుతున్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను నిలువునా మోసం చేశారన్నారు. సచివాలయ వాలంటీర్లను నియమించి ఉద్యోగాలు కల్పించినట్లు భ్రమలో సిఎం ఉన్నారని విమర్శించారు. ఇప్పటికైన గాలిమేడలు కట్టడం మాని, అంకెల గారిడీ కాకుండా ప్రజాప్రయోజనాల బడ్జెట్‌ను రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు రమేష్‌కుమార్, రాఘవేంద్ర, సతీష్‌కుమార్, రాష్ట్ర నాయకురాలు రామాంజినమ్మ, నెట్టప్ప, అమర్‌నాథ్, జెపికె రాము, శివశంకర్, మురళి, దాదాపీర్, నజీర్ అహ్మద్, శ్రీనివాసరెడ్డి, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

'పురం' అదనపు తహశీల్దార్‌గా రామాంజనరెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రామాంజనరెడ్డి

హిందూపురం అతనపు తహశీల్దార్‌గా కొత్తచెరువులో తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రామాంజనరెడ్డిని నియమించారు. దీంతో శనివారం వచ్చి బాధ్యతలు స్వీకరించారు. గత సంవత్సరం ఆగస్టులో ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ శ్రీనివాసులు బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న తహశీల్దార్లకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ వస్తున్నారు. దీంతో రామాంజనరెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ధ్యేయం

ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

ప్రజాశక్తి-కదిరి అర్బన్

ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్ ధ్యేయమని ఎమ్మెల్యే పివి.సిద్ధారెడ్డి తెలిపారు. ఈమేరకు శనివారం పట్టణంలో వివిధ బాధితులకు సిఎం సహాయ నిధి నుంచి విడుదలైన రూ.6.21లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వసతులతో కూడిన సౌకర్యాలు కల్పిస్తూ ప్రతి పేదవాడికీ కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. గతంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని జగనన్న అధికారంలోకి రాగానే మరిన్ని వైద్యసేవలను పొందుపరిచి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్వీనర్లు సైనికుల్లా పని చేయాలి

ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్

ప్రజాశక్తి-హిందూపురం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్

సిఎం జగన్ ప్రజా సంక్షేమ పాలనపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంలో కన్వీనర్లు, వార్డు గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు సైనికుల్లా పనిచేయాలని వైసిపి ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్‌కె ఫంక్షన్ హాల్‌లో నియోజక వర్గ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దేశం గర్వపడే విధంగా ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న సిఎం జగన్ ఆశయాలను ప్రజల చెంతకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. 'మా నమ్మకం నువ్వే జగనన్న' అన్న నినాదంతో ముందుకు సాగుతూ అభివృద్ధి ఫలాలు అందుకుంటున్న లబ్ధిదారులకు జగన్ సిద్ధాంతాలను వివరించాలని కోరారు. 2024లో గెలుపే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ జబీవుల్లా, జెడ్పిటిసి నాగభూషణం, శ్రీనివాసరెడ్డి, లేపాక్షి మండల కన్వీనర్ నారాయణ స్వామి, పురుషోత్తంరెడ్డి, నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్నా ప్రజాప్రనిధులు, నాయకులు, పార్టీ కన్వీనర్లు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయం

ఎమ్మెల్యే తిప్పేస్వామి

ప్రజాశక్తి-మడకశిర రూరల్

మహిళల ఆర్థిక స్వావలంబనే సిఎం జగన్ ధ్యేయమని ఎమ్మెల్యే తిప్పేస్వామి అన్నారు. శనివారం రోళ్ల మండలంలో వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలు నిర్వహించారు. తొలుత సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం సిఎం జగన్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో 95శాతం అమలు చేసిన ఘనత సిఎంకే దక్కుతుందన్నారు. సిఎం జగన్ నాయకత్వంలో మడకశిర ప్రాంతాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోటి బాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-బత్తలపల్లి

కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న కోటి సూర్యప్రకాష్‌బాబు

ఎపి కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, ఉప సర్పంచి కోటి గోపీనాథ్ పుట్టినరోజు వేడుకలను శనివారం వైసిపి కార్యకర్తలు, నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బత్తలపల్లిలోని ఆయన స్వగృహానికి భారీగా తరలివచ్చి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. బత్తలపల్లిలో ఐకెపి, వలంటీర్లు, సర్పంచి అక్కిం కాళమ్మ, తదితరులు ఏర్పాటు చేసిన కేక్‌ను కోసి కార్యకర్తలకు పంచిపెట్టారు. తర్వాత జెడ్పీటీసీ కోటి సుధతో కలిసి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుకుల పాఠశాల సిబ్బంది ఆర్డీటీ ఆధ్వర్యంలో కోటి బాబు ఇంటి వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో సుమారు 200 మంది రక్తదానం చేశారు. ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం బత్తలపల్లి కూడలిలో కోళాహలంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కోటి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం జగన్, నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డితో కలిసి అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జల వెంగళరెడ్డి, జెడ్పీటీసీ కోటి సుధ, వైసిపి మండల కనీనర్ బగిరి జయపిరెడ్డి, సచివాలయాల కన్వీనర్ జయరామిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు కరీంసాబ్, జిక్రియా, షేక్షావలి, నడిమింటి షాషా, ఎంపిటిసిలు కోటి నరేష్, యోగసందానారీ, రాంభూపాల్‌రెడ్డి, బండి వీరనారప్ప, పామాల రమేష్, కప్పల పెద్దప్ప, చింతలపల్లి కప్పల రమేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు నియామక పత్రాల అందజేత

ప్రజాశక్తి-నల్లచెరువు

మండల పరిధిలోని అలుగుండు, ఊబిచర్ల సచివాలయ క్లస్టర్లలో నూతనంగా ఎంపికైన వాలంటీర్లకు శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి రమణారెడ్డి, ఎంపిడిఒ శకుంతల నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తోందన్నారు. నూతనంగా ఎంపికైన వాలంటీర్లు కూడా పథకాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి పేదవాడికీ పథకాలు అందిస్తూ సేవాభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నారాయణస్వామి, సమీవుల్లా, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపి వైద్య సేవలపై అవగాహన

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

గ్రామీణ ప్రాంతాల్లో ఆర్‌ఎంపిలు అందించాల్సిన వైద్యసేవలపై అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి డాక్టర్ ఐనుద్దీన్ తెలిపారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మండల వ్యాప్తంగా ఉన్న ఆర్‌ఎంపి వైద్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్ని ఆరోగ్య అంశాల పట్ల సునిశిత, ఖచ్చిత పరిజ్ఞానం, నైపుణ్యత కలిగి ఉండి సేవలు అందించాలన్నారు. అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భానుప్రకాష్, కమ్యూనిటీ హెల్తాఫీసర్ సుభాషిణి, ఆర్‌ఎంపిలులు పాల్గొన్నారు.

దూడల సంరక్షణ, ఎదుగుదలపై అవగాహన

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

మండలంలోని గాజుకుంట్లపల్లి గ్రామంలో లేగదూడల సంరక్షణ, ఎదుగుదలపై పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు టివి.సుధాకర్ సలహాలు, సూచనలు ఇచ్చారు. శనివారం లేగదూడల ప్రదర్శన నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా దూడల ఎదుగుదల, వాటి పునరుత్పత్తి సామర్థ్యం కోసం ఎముకల పొడి ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గాజుకుంటపల్లి సర్పంచి సి.బాబాఫకద్దీన్, ఓబుళదేవరచెరువు పశు వైద్యాధికారి సి.ప్రవీణ్‌కుమార్, ఎహెచ్‌ఎ జోష్ణ, కుమార్‌నాయక్, గాజుకుంటపల్లి గోపాలమిత్ర, నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సవితమ్మ అన్నా క్యాంటీన్

ప్రజాశక్తి-పెనుకొండ

టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ ఆధ్వర్యంలో పెనుకొండలో ఏర్పాటు చేసిన అన్నక్యాంటీన్ శనివారం కూడా కొనసాగింది. ఇందులో భాగంగా 41 వరోజు రూ.5కే భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గుట్టూరు మాజీ సర్పంచి సూర్యనారాయణ, అడదాకులపల్లి మాజీ సర్పంచి ప్రసాద్, త్రివేంద్రనాయుడు, బాబుల్‌రెడ్డి, మారుతి, దాదు, తదితర నాయకులు పాల్గొన్నారు.

కోట ప్రాంతంలో ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణ పరిధిలోని 28, 25వ వార్డులో ఉన్న కోట, మెయిన్ బజార్ ప్రాంతాల్లో శనివారం ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా ఉచిత వైద్యసేవలు అందించారు. ఇందులో భాగంగా రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శివకుమార్, జెపికె రాము, సయ్యద్ నజీర్ అహ్మద్, అమర్‌నాథ్, మురళి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుకాసురులుగా వైసిపి బినామీలు

ప్రజాశక్తి-పరిగి

ఇసుక రీచ్ పేరుతో వైసిపి బినామీలు ఇసుక దందాలకు పాల్పడుతున్నారని అఖిలపక్ష నాయకులు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత టిడిపి హయాంలో ప్రజలకు ఉచిత ఇసుకను అందజేశామన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన ఇసుక పాలసీ తీసుకొస్తామని చెప్పిన జగన్ మాట తప్పారని ఎద్దేవ చేశారు. ఇసుకను రాష్ట్రాన్ని దాటించడమేనా నూతన ఇసుక పాలసీ అంటే.. అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వంలో ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలిస్తుంటే ఆపార్టీ నాయకులే ధర్నాలు, నిరసనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక వైసిపి నాయకులు ఇక్కడ కాదని, ఎమ్మెల్యే శంకర్నారాయణ, సిఎం జగన్ కార్యాలయానికి వెళ్లి నిరసనలు తెలియజేయాలని సూచించారు. మండల వ్యాప్తంగా ప్రజలను ఏకతాటిపై తీసుకొచ్చి ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేయకుండా చూస్తామన్నారు. అవసరమైతే మాజీ ఎమ్మెల్యే పార్థసారథితో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి ఇసుక పాలసీల వల్ల 'వై నాట్' 175 కాస్త.. 17గా మిగిలిపోతుందని ఎద్దేవా చేశారు. సిపిఎం నాయకులు నాగరాజు మాట్లాడుతూ ఇసుక రీచ్ ఏర్పాటుపై మూడు రోజులుగా వైసీపీకి, ప్రయివేట్ యాజమాన్యానికి లోపాయికార ఒప్పందాలు జరిగాయని, ఒప్పందం కుదరకపోవడం వల్లే వైసిపి నాయకులు ఇసుక రీచ్‌ను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఇసుక రీచ్ ఏర్పాటును రద్దు చేసి మండల వ్యాప్తంగా లబ్ధిదారులందరికీ ఉచితంగా ఇసుక అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకుడు బద్రీనాథ్, టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీరెడ్డి, నాయకులు ఈశ్వరప్ప, శేఖర్, లోకేష్, పలువురు పాల్గొన్నారు.

పుట్టపర్తిలో 'పల్లె'పై దాడి అమానుషం

వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలి - టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి

ప్రజాశక్తి-పెనుకొండ

పుట్టపర్తిలో మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిపై వైసిపి నాయకులు, కార్యకర్తలు దాడి చేయడం అమానుషమని టిడిపి జిల్లా అధ్యక్షులు బి.కె పార్థసారధి శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. పుట్టపర్తి ఘటన చాలా దురదృష్టకరమన్నారు. అధికార పక్షం తప్పులు చేసినప్పుడు ప్రతిపక్షం వాటిని వేలెత్తి చూపించడం ఆనవాయితీ అన్నారు. ఇందులో భాగంగానే యువగళం పాదయాత్రలో టిడపిఇ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ ఎమ్మెల్యే దుద్దగుంట శ్రీధర్‌రెడ్డి అవినీతిపై ఆరోపణలు చేశారన్నారు. వాటిని వాస్తవాలు అని నిరూపించేందుకు బయలుదేరిన పల్లె రఘునాథ్‌రెడ్డిపై వైసిపి నాయకులు, కార్యకర్తలు అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు దాడు చేయడం బాధాకరమన్నారు. శ్రీధర్‌రెడ్డిపై వచ్చిన ఆరోపణలను సవాల్‌గా తీసుకున్నప్పుడు, అవినీతికి పాల్పడలేదని నిరూపించుకోవాలని సూచించారు. అంతేగాకుండా దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. పోలీసులు కూడా ఏకపక్షంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు.

హిందూపురంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే దాడులు..

పుట్టపర్తి ఎమ్మెల్యే డి.శ్రీధర్‌రెడ్డి తన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుచే మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, టిడిపి కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ అన్నారు. శనివారం పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అధికార పక్షం తప్పులు చేసినప్పుడు ప్రతిపక్షం ప్రశ్నిస్తుందన్నారు. వాటిని కప్పిపుచ్చుకునేందుకు దాడులు చేసే రాజకీయాలు చేయడం మంచిది కాదన్నారు. తక్షణం పోలీసులు స్పందించి దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మడకశిర : పుట్టపర్తిలో మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిపై వైసిపి గూండాలు దాడి చేయడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే ఈరన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓటమి భయంతోనే వైసిపి దాడులు చేస్తోందన్నారు. టిడిపి కార్యకర్తల జోలికొస్తే వైసిపి నేతలను గ్రామాల్లో తిరగనివ్వమని హెచ్చరించారు. వైసిపి అవినీతిపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి ప్రశ్నిస్తే వాటికి సమాధానాలు చెప్పలేక దాడులు చేయడం దుర్మార్గమన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా టిడిపికి అనుకూల పవనాలు వీస్తున్నాయనే భయంతో ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపిపి ఆదినారాయణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ప్రకాష్‌రాజ్, గోపాల్, ఈశ్వరప్ప, రమేష్, క్రిష్టప్ప, మంజునాథ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండలో విలేకరులతో మాట్లాడుతున్న సవితమ్మ

దాడులను ఖండిస్తున్నాం..

మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిపై పుట్టపర్తిలో వైసిపి నాయకులు శనివారం దాడులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఒక ప్రకటనలో అన్నారు. దాడికి పాల్పడిన వైసిపి రౌడీలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

హిందూపురం : రోజురోజుకూ ప్రజల్లో టిడిపికి వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేక వైసిపి ప్రజాప్రనిధులు దాడులకు పాల్పడుతున్నారని టిడిపి నాయకులు మండిపడ్డారు. పుట్టపర్తిలో పల్లె రఘునాథ్ రెడ్డిపై దాడి, తెనాలిలో మున్సిపల్ కౌన్సిలర్ యుగంధర్ దాడులను నిరసిస్తూ శనివారం పట్టణంలోని ఫైవ్‌ల్యాంప్ సర్కిల్‌లో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్‌కుమార్, రాఘవేంద్ర, సతీష్‌కుమార్, రాష్ట్ర నాయకురాలు రామాంజినమ్మ, నెట్టప్ప, అమర్నాథ్, జెపికె రాము, శివశంకర్, మురళి, దాదాపీర్, నజీర్ ఆహ్మద్, శ్రీనివాసరెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు:కదిరి
E.P.No.30/2018 in O.S.No.21/2010
Between:
పరికి శామీర్ బాషా S/o మహబూబ్‌సాబ్, డోర్‌నెం.10-698-1, నాగరాజువీధి, కదిరి ...డిక్రీ హోల్డర్
మరియు
నూతన కాల్వ రాబీయాబీ (died by LRs 2 and 4 to 5) మరియు ఇతరులు ...జడ్జిమెంటు డెట్టార్స్
To,
R4: షేక్ శంశాద్ W/o మహబూబ్ బాషా, డోర్‌నెం.16-39, పరమానందప్ప వీధి, కొత్తపల్లి, రాయచోటి, వైయస్సార్ కడప జిల్లా.
R5: షేక్ షాహీదా W/o ఖాశీం బాషా, డోర్‌నెం.26-50-2, చర్చి వీధి, బేతల్ కాలనీ, రాయచోటి, వైయస్సార్ కడప జిల్లా.
JDr's 4 మరియు 5లకు నోటీసులు
పై ఇ.పి.లో పై కోరువార్టు వారు మీ హాజరు నిమిత్తమై 26-04-2023వ తేదికి వాయిదా వేసినారు. కావున మీరు 26-04-203వ తేదిన ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరు కావలయును. అట్లు హాజరు కాని పక్షములో పై ఇ.పి.ని మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
"కోర్టువారి ఉత్తర్వుల మేరకు'
స్థలం:కదిరి
వాయిదా తేది:26-04-2023.
ఎ.చంద్రశేఖర్ రెడ్డి, బి.ఎ., బి.ఎల్.
డిక్రీ హోల్డరు తరపు వకీలు
కదిరి, శ్రీసత్యసాయి జిల్లా.

విలేకరులు కావలెను
ప్రజాశక్తి దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
విలేకరులు కావాల్సిన ప్రాంతాలు: అనంతపురం జిల్లా:
1.అనంతపురం అర్బన్ 2.అనంతపురం క్రైం, 3.అనంతపురం రూరల్ 4.కూడేరు 5.రాప్తాడు 6.వజ్రకరూర్ 7.పామిడి 8.కళ్యాణదుర్గం రూరల్ 9.కంబదూరు
శ్రీ సత్యసాయి జిల్లా: 1.హిందూపురం రూరల్ 2.పెనుకొండ రూరల్ 3.ధర్మవరం రూరల్ 4.పుట్టపర్తి కలెక్టరేట్ 5.పుట్టపర్తి క్రైం 6.కొత్తచెరువు రూరల్ 7.ముదిగుబ్బ రూరల్ 8.ఓ.డి. చెరువు రూరల్ 9.తాడిమర్రి 10.రొళ్ల 11.అమడగూరు 12.గోరంట్ల రూరల్.
విదార్హత: 10వ తరగతి లేదా ఇంటర్ పాస్/ఫెయిల్
ఇంటర్వ్యూ తేది: 03-04-2023
ఉదయం 10 గంటలకు

అడ్రస్:
పాత విఆర్ఎల్ ట్రాన్స్‌పోర్టు గొడౌన్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, బళ్లారిరోడ్డు, అనంతపురం.
సెల్: 9490099311, 9490099312.